రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

# కాంగ్రెస్ పార్టీ యెక్క ప్రచార 'దాడి'

**-అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

2014 సార్వత్రిక ఎన్నికలు దాదాపు మూడు నెలల్లో జరుగనున్నాయి. ఆ ఎన్నికలను ఎన్నో దఫాలుగా చాలా కాలంపాటు జరుపనున్నారు. ఇప్పుడున్న అంచనాల ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన తరువాత ప్రచార దాడి ముమ్మరం అవుతుందని, అంటే మార్చి చివరిభాగంలో మొదలయ్యి, ఏప్రిల్, మే 2014 వరకు కొనసాగుతుంది. విచిత్రమైనది ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ యెక్క ఎన్నికల ప్రకటనలు పత్రికల్లోను, ప్రసారాల్లోనూ, బహిరంగ ప్రకటనల ద్వారాను జనవరి నెల నుండే కనబడడం ప్రారంభమైనాయి. ఎన్నికల ప్రచారం చాలా ఖరీదైనది. మామూలు ప్రచార ఖర్చులేగాక చాలా పత్రికలూ, ప్రసారాలు ఎన్నికల సందర్భంలో ధరలు పెంచుతాయి. అందువలన రేట్లు కొన్ని అంతరాలు పెరుగుతాయి. మామూలు అలవాటు ఏమిటంటే, ఎన్నికల నామినేషన్లు నమోదు అయిన తరువాత ప్రకటనలు ప్రారంభం అవుతాయి.

మనకి కనబడుతున్న దానిని బట్టి చూస్తే, ప్రచారం నాలుగు నెలలపాటు కొనసాగించడం వలన, కాంగ్రెస్ పార్టీ ప్రచారంకోరకు చాలా పెద్ద బడ్జెట్టునే పెట్టుకొన్నట్టున్నది. ఇప్పుడు ప్రతిపాదించిన ప్రకటనల ప్రమాణాలు ఒక ఎత్తయితే, వాటి సమాచారం ఇంకా ఆసక్తికరముగా ఉన్నది. ఆ పార్టీ ప్రధాన మంత్రిత్వ అభ్యర్ధిని ప్రకటించడానికి సుముఖంగా లేదు. నిజానికి, దాని ప్రచారం మొత్తం ఒకవ్యక్తి పైనే ... ముసుగులో ఉన్న 'కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి'. ఇప్పటివరకు వేలుగుకోకి వచ్చిన ప్రచారం ప్రకారం ఇప్పటి ప్రధాన మంత్రిపై ఒక్క మాట కూడా లేదు. యు.పి.ఎ. ప్రభుత్వం సాధించిన ఫలితాల గురించిన మాట లేదు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలి పైనకూడా ఒక్క మాటా లేదు. మొత్తం ప్రచారం రాహుల్ గాంధీపై కేంద్రీక్రుతమయి ఉన్నది. అయితే రాహుల్ గాంధి ప్రధాన మంత్రి పదవికి అభ్యర్ధి కాదు (ఎందుకంటే ఆ పార్టీకి అధికారిక అభ్యర్ధి లేరు). అతని చుట్టూనే ప్రచారం ఎందుకు కేంద్రీకృతమయి ఉన్నది?

దీనికి జవాబు విదితమే. రాహుల్ గాంధి తమ ప్రధాన మంత్రిత్వ అభ్యర్ధి అని కాంగ్రెస్ పార్టీ చెప్పుకోవడానికి సిద్ధంగా లేదు. ఒకవేళ వ్యతిరేక ఫలితాలు వస్తే దానికి ఆయన బాధ్యత వహించాల్సి వస్తుంది. అందువలన అది ప్రత్యామ్నాయ వ్యూహాన్ని ఎన్నుకోన్నది, అంటే నిజమైన అభ్యర్ధిని, అంటే అతని స్థానాన్ని బట్టి కాకుండా అభ్యర్ధిని ఎంచుకోన్నది. సఫలత వస్తే అది రాహుల్ గాంధికి దక్కుతుంది, విఫలత వస్తే అది కాంగ్రెస్ పార్టీకి చెందుతుంది.

రాహుల్ గాంధి యెక్క పరపతి నిర్వహణలో భాగంగా అది చాలా ధనాన్ని వెచ్చించనున్నది అని వచ్చిన వార్తలను క్రొద్ది రోజుల క్రితమే ఆ పార్టీ తిరస్కరించింది. ఇపుడది మోసపూరితమైన తిరస్కారం అని తెలుస్తున్నది. ప్రచారం చేస్తున్నట్టు నిజానికి అతను సాధించినది ఏమీ లేకపోయినప్పటికీ, అతని పరపతిని ప్రకటనల ద్వారానే పెంచవచ్చా? కొనసాగడం బాగున్నప్పుడు, కొందరు నాయకులు మంచి తనాన్ని సంతరించుకొంటారు. ప్రతికూల పరిస్థితుల్లో వారు కుప్పకూలిపోతారు. ప్రచారం ద్వారా ఆమోదయోగ్యమైన వస్తువు పరపతిని పెంచవచ్చు, కాని మరోలా కాదు.

✵✵✵✵✵